
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 186 | బుధవారం 11 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# ఏపీలో మరో కొత్త రాజకీయ పార్టీ

## 'పరివర్తన రాజనీతి పార్టీ'ని ప్రకటించిన విజయసాయి రెడ్డి



(అంకుశం, అమరావతి, నవంబర్ 11):

వైఎస్సార్‌సీపీ మాజీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి కొత్త రాజకీయ పార్టీని విజయవాడలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం 11 గంటల 11 నిమిషాలకు 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్‌పీ) ప్రకటించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కాషాయం, తెలుపు రంగులతో కూడిన జెండా మధ్యలో ధర్మచక్రం చిహ్నంగా ఉండే పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏ ఒక్క నాయకుడి చేతిలో లేదు. అంతా ప్రజల చేతిలోనే ఉంది. పరివర్తన రాజనీతి పార్టీ (పీఆర్‌పీ) ఇంకో నాయకుడిని ఇవ్వడానికి రాలేదు. యువతలో ఉన్న నాయకత్వ లక్షలణాలను బయటకు తీసుకొచ్చేందుకు ప్రారంభించినట్లు వెల్లడించారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, ఇందులో 66 శాతం చదువుకున్న వారికి, యువతకు కేటాయిస్తామని వెల్లడించారు. 'దేశం కోసం, ధర్మం కోసం' అనేది పార్టీ నినాదం. దేశభక్తి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణే ప్రధాన లక్ష్యాలుగా పీఆర్‌పీ పనిచేస్తుందని విజయసాయి రెడ్డి చెప్పారు. రెండు ప్రధాన పక్షాలపై ప్రజల్లో నిరాశ ఉందని, అందువల్ల రాజకీయ శూన్యం ఏర్ప





# ఏపీలో పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటుకు జపాన్ ఆసక్తి

## సీఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి కెయిచీ ఓనో

(అంకుశం, అమరావతి, నవంబర్ 11):

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని భారత్‌లో జపాన్ రాయబారి కెయిచీ ఓనో వెల్లడించారు. రాష్ట్రంలో జపాన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు విశాఖపట్నం వచ్చిన కెయిచీ ఓనో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, కీలక - మిగతా2లో



# 12, 13 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు

### -- భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



(అంకుశం, అమరావతి, నవంబర్ 11):

ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడులు, వాణిజ్యం, సాంకేతిక భాగస్వామ్యాలకు కీలక కేంద్రంగా నిలపే లక్ష్యంతో రెండు రోజుల పాటు సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సర్వసన్నద్ధమైంది. 'నేవిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్ -- ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే థీమ్‌తో ఈ సదస్సు ఈ నెల 12, 13 తేదీల్లో విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు 58 దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల ప్రతినిధులు హాజరు కానున్నారు. 16 మంది విదేశీ మంత్రులు, 40 మంది అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు పాల్గొననున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కానున్నారు. 13న జరిగే ముగింపు కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా రానున్నారు. సదస్సులో ముఖ్యంగా వాణిజ్యం -- పెట్టుబడులు -- గ్లోబల్ వాల్యూ చైన్స్, ట్రస్ట్ -- జియో ఎకనమిక్స్ -- గ్లోబల్ కోఆపరేషన్, వ్యవసాయం -- ఆహార భద్రత -- జీవ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, ప్రతిభ -- నైపుణ్యాలు -- అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, సాంకేతికత -- ఆవిష్కరణలు -- భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం -- సుస్థిర వృద్ధి అనే అంశాలపై విస్తృత చర్చలు జరగనున్నాయి. సీఐఐ సదస్సుకు సమాంతరంగా 'ఏపీ ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్--2026' కూడా నిర్వహించనున్నారు. మహిళా సాధికారత, పారిశ్రామిక రంగంలో మహిళల భాగస్వామ్యం, ఆర్థిక వృద్ధి, మహిళా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానంపై ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. రెండు రోజుల పాటు నిర్వహించే సదస్సులో సుమారు 400కు పైగా బిజినెస్ సమావేశాలు జరగనున్నాయి.



# ఆంధ్రాలో నాన్-స్పైసీ అనే ఆప్షనే ఉండదు

### సీఐఐ సదస్సు వేళ నారా లోకేశ్ ఆసక్తికర పోస్ట్

### విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు

### ఆంధ్రాలో నాన్-స్పైసీ అనే ఆప్షన్ లేదంటూ చమత్కారం



అమరావతి

విశాఖపట్నంలో రేపటి నుంచి జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యేందుకు విచ్చేసిన అంతర్జాతీయ ప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ వినూత్న రీతిలో స్వాగతం పలికారు. గ్లోబల్ డెలిగేట్స్‌ను ఆహ్వానిస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా చేసిన ఓ ఆసక్తికర పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. రాష్ట్ర ప్రత్యేకతను వివరిస్తూ మంత్రి లోకేశ్ తనదైన శైలిలో చమత్కరించారు. "ఆంధ్రాలో 'నాన్-స్పైసీ' అనేది మెనూలో ఆప్షన్ కాదు" అంటూ ఆంధ్రప్రదేశ్ ఆహారపు ఘాటును, విశిష్ట రుచులను విదేశీ ప్రతినిధులకు పరిచయం చేశారు. రాష్ట్రంలో ఆహారం ఎంత ఘాటుగా ఉంటుందో, వ్యాపార - మిగతా3లో

# పట్టాలెక్కిన బెంగళూరు మెట్రో బ్లూలైన్



బెంగళూరు నగర ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రతిష్ఠాత్మక 'నమ్మ మెట్రో' బ్లూ లైన్ (ఔటర్ రింగ్ రోడ్–ఎయిర్‌పోర్ట్ కారిడార్) కీలక మైలురాయిని చేరుకుంది. ప్రధాన ఐటీ కారిడార్లను కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే ఈ మార్గంలో ట్రయల్ రన్స్ అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ట్రయల్స్ విజయవంతంగా మొదలవ్వడంతో ఎయిర్‌పోర్ట్ మెట్రో అందుబాటులోకి వచ్చే ప్రక్రియ మరింత వేగవంతమైంది.

బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ తెలిపిన వివరాల ప్రకారం, బయ్యప్పనహళ్లి టెస్ట్ ట్రాక్ నుంచి కేఆర్ పురం, అక్కడి నుంచి దొడ్డనెక్కుంది స్టేషన్ వరకు మెట్రో రైలు ట్రయల్ మూవ్‌మెంట్లను విజయవంతంగా నిర్వహించారు. సెంట్రల్ సిల్క్ బోర్డు సమీపంలో సివిల్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రాబోయే నెలల్లో భద్రతా తనిఖీలు చేపట్టనున్నామని ఆయన స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టు మొత్తం 58.19 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. దీనిని రెండు విభాగాలుగా నిర్మిస్తున్నారు:

**ఫేజ్-2ఏ (ఔటర్ రింగ్ రోడ్ ఈస్ట్ లైన్):**

సెంట్రల్ సిల్క్ బోర్డు నుంచి కేఆర్ పురం వరకు 19.75 కిలోమీటర్ల పరిధిలో 13 స్టేషన్లను నిర్మిస్తున్నారు. ఈ మెయిన్ లైన్ ట్రయల్ రన్స్ ఇటీవలే ప్రారంభమయ్యాయి. ఈ విభాగాన్ని 2027 మధ్య నాటికి సాధారణ ప్రయాణికుల కోసం అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**ఫేజ్-2బీ (ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్):**

కేఆర్ పురం నుంచి హెబ్బాల్ మీదుగా కెంపేగౌడ ఎయిర్‌పోర్ట్ వరకు 38.44 కిలోమీటర్ల మేర ఈ లైన్ సాగుతుంది. ఇందులో 16 ప్రధాన స్టేషన్లు, భవిష్యత్ అవసరాల కోసం మరో 3 స్టేషన్లు ఉంటాయి. హెబ్బాల్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు ఉన్న మార్గాన్ని 2027 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇక కేఆర్ పురం--హెబ్బాల్, నాగవార సెక్షన్లతో కలిపి పూర్తి బ్లూ లైన్ కారిడార్‌ను 2028 మార్చి నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ బ్లూ లైన్ కారిడార్ హెచ్ఎస్ఆర్ లేఅవుట్, బెల్లందూరు, మారథహళ్లి, కేఆర్ పురం, హెబ్బాల్, యలహంక వంటి ప్రధాన ఉపాధి, ఐటీ హబ్‌లను ఎయిర్‌పోర్టుతో నేరుగా కలుపుతుంది. అలాగే పర్పుల్, ఎల్లో, పింక్ లైన్లతో ఇంటర్‌చేంజ్ సౌకర్యం ఉంటుంది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం డ్రైవర్‌లెస్ అత్యాధునిక రైళ్లు, ప్రత్యేక లగేజీ స్పేస్ వంటి వసతులను కల్పిస్తున్నారు. ఈ మెట్రో రాకతో ఔటర్ రింగ్ రోడ్డు, హెబ్బాల్, ఉత్తర బెంగళూరు ప్రాంతాల్లో వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకోవడంతో పాటు స్థిరాస్తి, అద్దెల డిమాండ్ 20 నుంచి 35 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు నగరంలో మెట్రో నెట్‌వర్క్ మరింత విస్తరిస్తోంది. కాలెన అగ్రహార నుంచి తవరేకెరె వరకు నిర్మించిన 7.5 కిలోమీటర్ల ఎలివేటెడ్ పింక్ లైన్ విభాగాన్ని నవంబర్ 13న (2026) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభంతో బెంగళూరు నగరంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మెట్రో నెట్‌వర్క్ పరిధి 100 కిలోమీటర్ల మార్కును దాటి, మొత్తం 103.6 కిలోమీటర్లకు చేరుకోనుంది.

# అంతర్జాతీయ సమ్మిట్‌కు ముస్తాబైన విశాఖ..




గమనార్హం.

**ఆరు కీలక అంశాలపై మేధోమథనం**

రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రత్యేకంగా చర్చలు జరగనున్నాయి.

1. వాణిజ్యం – పెట్టుబడులు –గ్లోబల్ వాల్యూ చైన్స్: ప్రపంచ వాణిజ్యంలో ఏపీ పాత్ర, పెట్టుబడుల ఆకర్షణపై దృష్టి.
2. ట్రస్ట్ -- జియో ఎకనమిక్స్ -- గ్లోబల్ కో ఆపరేషన్: భౌగోళిక, ఆర్థిక సహకారం ద్వారా నమ్మకాన్ని పెంపొందించడం.
3. వ్యవసాయం -- ఆహార భద్రత -- జీవ ఆధారిత ఆర్థిక వ్యవస్థ: వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, ఆహార భద్రత.
4. ప్రతిభ -- నైపుణ్యాలు -- అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు: యువతకు నైపుణ్యాభివృద్ధి, ప్రపంచ స్థాయి ఉద్యోగాలు.
5. సాంకేతికత -- ఆవిష్కరణలు -- భవిష్యత్ పరిశ్రమలు: టెక్నాలజీ, కొత్త ఆవిష్కరణల ద్వారా పారిశ్రామిక అభివృద్ధి.
6. స్వచ్ఛ ఇంధనం – సుస్థిర వృద్ధి: పర్యావరణహిత ఇంధన వనరులు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు. ఈ అంశాలపై జరిగే మేధోమథనం ద్వారా ప్రపంచ ఆర్థిక మార్పులకు అనుగుణంగా ఏపీ పారిశ్రామిక రంగానికి కొత్త దిశానిర్దేశం చేయనున్నారు.

**సమాంతరంగా మహిళా సదస్సు, భారీగా ఒప్పందాలు**

సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సమాంతరంగా 'ఏపీ ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్--2026'ను కూడా నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, పారిశ్రామిక రంగంలో వారి భాగస్వామ్యం, ఆర్థిక వృద్ధిపై ఇందులో ప్రత్యేకంగా చర్చిస్తారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం కల్పించడంపై దృష్టి సారిస్తారు. ఇప్పటికే ఈ సదస్సుకు సన్నాహకంగా రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశాల ద్వారా రూ.86,522 కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదరడం విశేషం. ప్రధాన సదస్సులో భాగంగా సుమారు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీ2బీ), బిజినెస్ టు గవర్నమెంట్ (బీ2+) సమావేశాలు జరగనున్నాయి.

**ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశాలు, సాంస్కృతిక వైభవం**

సదస్సు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు, విదేశీ ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ముందుగానే (బుధవారం) విశాఖకు చేరుకోనున్నారు. అంతకుముందు అమరావతిలో సింగపూర్ ప్రతినిధులతో ఆయన భేటీ కానున్నారు. విశాఖకు వచ్చే అతిథులకు ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలు, ఆతిథ్యం ఉట్టిపడేలా ఘన స్వాగతం పలికేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. గిరిజన థింసా నృత్యం, గరగ, తప్పెటగుళ్ళు వంటి జానపద కళారూపాలతో పాటు ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, తోలుబొమ్మలాట, కూచిపూడి వంటి కళలను ప్రదర్శించనున్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన పంటలు, అరకు కాఫీ, పర్యాటకం, లాజిస్టిక్స్, సౌరశక్తి వంటి రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను చాటిచెప్పేలా ప్రత్యేక స్టాళ్లను, కళాకృతులను ఏర్పాటు చేశారు. పారిశ్రామిక దిగ్గజాలు, సీఈఓలు ముఖ్యమంత్రితో చర్చలు జరిపేందుకు, ఒప్పందాలు కుదుర్చుకునేందుకు వేర్వేరుగా ప్రత్యేక సమావేశ మందిరాలను సిద్ధం చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడులకు కీలక గమ్యస్థానంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## కూటమికి కూడా విడాకులు తప్పేలా లేవు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంపై కాంగ్రెస్ నేత తులసిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఇది ఒక చీకటి రోజు అని అన్నారు. పవన్ కల్యాణ్, ఆయన భార్య అన్నా కొణిదెల విడాకులు తీసుకోవడం వారి వ్యక్తిగత విషయమే అయినప్పటికీ, సమాజాన్ని అమితంగా ప్రభావితం చేసే స్థాయిలో ఉన్న నాయకుడు కావడంతోనే తాను స్పందించాల్సి వస్తోందని తులసిరెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ రాష్ట్రానికి డిప్యూటీ సీఎంగా, ఒక పార్టీ అధ్యక్షుడిగా సమాజంపై, ముఖ్యంగా యువతపై తీవ్ర ప్రభావం చూపే నాయకుడని తులసిరెడ్డి పేర్కొన్నారు. సాధారణ వ్యక్తులైతే ఎవరూ స్పందించరని, కానీ ఇంతటి ప్రజాదరణ ఉన్న నాయకుడు తీసుకునే నిర్ణయాలు సమాజంపై దుష్ప్రభావం చూపే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతపై ఈ పరిణామాలు ఎలాంటి ముద్ర వేస్తాయో ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హిందూ సనాతన ధర్మంలో వివాహ బంధం అత్యంత పవిత్రమైనదని తులసిరెడ్డి గుర్తుచేశారు.

## కుట్రలు చేసే విదేశీ శక్తులన్నీ ప్రోగ్రెసివ్ అలయెన్స్ పేరుతో ఒక్కటయ్యాయి

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిల్లీలో సమావేశమయ్యారని... సోనియా గాంధీ కూడా వారితో భేటీ అయ్యారని తెలిపారు. ఈ సంస్థ వెనుక జార్జ్ సోరోస్ వంటి వ్యక్తులు ఉన్నారని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఈ సంస్థలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. స్పెయిన్, ఫ్రాన్స్, అల్బేనియా, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో కూడా ఈ కూటమి అలజడులకు కారణమైందని ఆరోపించారు. ఇప్పుడు అదే విదేశీ శక్తులు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారతదేశంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని దుయ్యబట్టారు. విఫలమైన రాహుల్ గాంధీని రాజకీయంగా మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ భారత్ సమిట్ నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. 100 దేశాల నుంచి వచ్చే ప్రతినిధుల ముందు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి స్థాయి నాయకుడిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రభుత్వం గ్లోబల్ సమిట్ నిర్వహిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులతో సమావేశాలు నిర్వహించడం సరికాదన్నారు

## తెలంగాణ బిడ్డలు అగ్ర దేశాలతో పోటీపడేలా విద్యా సంస్కరణలు



తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేటలోని విద్యానగర్‌లో నూతన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' భవన నిర్మాణానికి ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. స్థానిక బీసీ వెల్ఫేర్ బాలుర వసతిగృహం ప్రాంగణంలో సుమారు రూ.10 కోట్ల నుంచి రూ.11 కోట్ల అంచనా వ్యయంతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్', 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలోని పది అగ్రదేశాలతో తెలంగాణ విద్యార్థులు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ పటిష్ఠపరుస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగానే సెమీ రెసిడెన్షియల్ విధానంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. ఈ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు డిజిటల్ బోధన అందించడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. మరోవైపు, ఉపముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హనుమకొండలో ముందస్తు చర్యగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

## రైతులకు ఇజ్రాయెల్ గుడ్ న్యూస్..

వ్యవసాయ రంగంలో చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో కోత అనంతర పంట నష్టం ఒకటి. ముఖ్యంగా కూరగాయలు, పండ్ల వంటి త్వరగా పాడైపోయే ఉత్పత్తులను కోసిన తర్వాత, వాటిని కొనుగోలు చేసే కంపెనీలు లేదా వ్యాపారులు తీసుకెళ్లే లోపే అధిక శాతం పాడైపోతుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో సరైన కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, విద్యుత్ కొరత వంటి కారణాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం చూపేలా ఎటువంటి కరెంట్ లేదా డీజిల్ వంటి ఇంధనాల అవసరం లేకుండా పనిచేసే వినూత్న సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ఇజ్రాయెల్ నిపుణులు అభివృద్ధి చేసిన ఈ పరిజ్ఞానం గ్రామీణ రైతులకు ఎంతగానో మేలు చేయనుంది. ఈ నూతన విధానంలో విద్యుత్ గ్రిడ్, బ్యాటరీలు లేదా జనరేటర్ల అవసరం ఏమాత్రం ఉండదు. ఒక ప్రత్యేక కంటైనర్‌లో ఉంచే చిన్న గ్యాస్ కానిస్టర్ ద్వారా ఉత్పత్తుల నిల్వ కాలాన్ని సులభంగా పెంచవచ్చు. దీనితో పాటు ఈ వ్యవస్థ బాష్పీభవన శీతలీకరణ (జుజుజూశీతీఖ్అజవ జశీశీశ్రీఅఅస్త్ర) సిద్ధాంతం ఆధారంగా పనిచేస్తుంది. సూర్యరశ్మి, నీటి బాష్పీభవనాన్ని ఉపయోగించుకుని బాహ్య వాతావరణంలోని వేడిని నియంత్రిస్తూ, లోపలి ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. కంటైనర్ లోపల తేమ శాతాన్ని స్థిరంగా ఉంచడం ద్వారా ఉత్పత్తులు ఎండిపోకుండా, బరువు తగ్గకుండా కాపాడుతుంది. సాంప్రదాయ శీతల గిడ్డంగులతో పోలిస్తే ఈ వ్యవస్థ నిర్మాణం, నిర్వహణ ఖర్చులు చాలా తక్కువ. దీని ద్వారా కూరగాయలు, పండ్లు త్వరగా కుళ్ళిపోకుండా వాటి సహజసిద్ధమైన తాజాదనాన్ని 7 నుండి 15 రోజుల వరకు నిలబెట్టుకోవచ్చు. ఈ సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలగనున్నాయి. పంటను కోసిన వెంటనే అమ్ముకోవాలనే ఒత్తిడి తగ్గి, మార్కెట్ పరిస్థితులను బట్టి సరైన ధరకు విక్రయించుకునే వెసులుబాటు లభిస్తుంది. ఫలితంగా అమ్ముడుపోక తక్కువ ధరకు తెగనమ్ముకునే (ణఱర్తీవం ఘ్ఘశ్రీవ) పరిస్థితి తప్పుతుంది. రవాణా ఆలస్యమైనా ఉత్పత్తుల నాణ్యత దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు. విద్యుత్ వసతి అంతగా లేని మారుమూల ప్రాంతాల రైతులకు కోత అనంతర నష్టాలను అరికట్టి, వారి ఆదాయాన్ని పెంచేందుకు ఈ టెక్నాలజీ ఒక గొప్ప సాధనంగా మారనుంది.

## కాంగ్రెస్, బీజేపీతో నాకు సంబంధం లేదు



2011లో తన నేతృత్వంలో సాగిన అవినీతి వ్యతిరేక ఉద్యమంపై సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను సామాజిక కార్యకర్త అన్నా హజారే తప్పుబట్టారు. రాజకీయ పార్టీల గురించి కాకుండా దేశం, సమాజం పరిస్థితులపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. తనకు కాంగ్రెస్, బీజేపీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ ఇటీవల రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంలో అన్నా హజారే ఉద్యమాన్ని ప్రస్తావించారు. 2011లో ఆయన నేతృత్వంలో సాగిన 'ఇండియా ఎగైనెస్ట్ కరప్షన్' ఉద్యమానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి తెరవెనక మద్దతు లభించిందని ఆ ఉద్యమంలో పాల్గొన్న కొందరు ప్రముఖులు తర్వాత చెప్పినట్లు ఆమె పేర్కొన్నారు. భారీ ప్రచారం నడుమ అన్నా హజారే ఢిల్లీకి వచ్చి నిరాహార దీక్ష చేపట్టారని రాశారు. ఈ ఉద్యమం కారణంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం, కాంగ్రెస్ ఇబ్బందుల్లో పడ్డాయని వివరించారు. యూపీఏ ప్రభుత్వాన్ని గద్దె దించడమే ప్రత్యర్థుల లక్ష్యమని పేర్కొన్నారు. అది నెరవేరిన తర్వాత అన్నా హజారే గురించి ఎవరూ మాట్లాడలేదని ఆమె తన పుస్తకంలో రాశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో అన్నా హజారే స్పందించారు. తన ఉద్యమం కారణంగా ఆర్ఎస్ఎస్, బీజేపీకి చెందిన పలువురు కూడా పదవులు కోల్పోయాని వ్యాఖ్యానించారు. తనకు రాజకీయ పార్టీల కంటే సమాజం, దేశ ప్రయోజనాలే ముఖ్యమన్నారు. కరవు సమయంలో బాధితుల కోసం తన పింఛను డబ్బులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అంశాలపై దృష్టి పెట్టి సమాజం కోసం పనిచేయాలని సూచించారు. ఫలాలిచ్చే చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని హజారే వ్యాఖ్యానించారు. తన జీవితాన్ని సమాజం, దేశం కోసమే అంకితం చేశానన్నారు. విమర్శలను పట్టించుకోకుండా తన బాధ్యతను కొనసాగిస్తానని చెప్పారు. త్వరలో విడుదల కానున్న 'అన్నా హజారే: గ్రామయోగి' పుస్తకంలో తన జీవిత విశేషాలు ఉంటాయని వెల్లడించారు.

## ఆంధ్రాలో వాన్-స్టాప్ అనే ఆప్షనే ఉండదు

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులకు ఇచ్చే అనుమతులు కూడా అంతే వేగంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ప్రభుత్వ పనితీరును ప్రస్తావిస్తూ లోకేశ్ ఓ ఆకర్షణీయమైన నినాదాన్ని తెరపైకి తెచ్చారు. "స్టాప్ సీ ఫుడ్.. స్పీడీ అప్రూవల్స్.. ఇదే ఆంధ్ర విధానం" అంటూ ప్రపంచ పారిశ్రామికవేత్తలకు బలమైన సందేశాన్ని పంపారు. అతిథి మర్యాదలతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామనే స్పష్టమైన భరోసాను ఆయన కల్పించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తూ మంత్రి చేసిన ఈ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది.

## ఏపీకి మరో వాయుగుండం ముప్పు



ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఎల్లుండి అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఇది క్రమంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని తెలిపింది. నవంబర్ 18 లేదా 19 నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి చేరవచ్చని అంచనా వేసింది. అల్పపీడనం ఏర్పడిన 24 గంటల్లోనే తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత వాయుగుండంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణిస్తూ ఉత్తర తమిళనాడు తీరం వైపు కదులుతుందని వివరించారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే భారీ వర్షాల కంటే తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలే ఎక్కువగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఆ తర్వాత అల్పపీడనం కదలికను బట్టి వర్షాల పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ 139 వ జయంతి వేడుకలు



**అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 11 :** ఉరవకొండ పట్టణంలోని అనంతపురం బైపాస్ రోడ్డు నందు గల మదరసాలోని విద్యార్థుల సమక్షంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సీనియర్ ఎలెక్ట్రిషన్ ఉక్కిసుల గోపాల్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రను గురుంచి ప్రసంగించారు.ఆబుల్ కలమ్ ఆజాద్ 11-11-1888న జన్మించాడు. తండ్రి భారతీయుడు – తల్లి అరబ్బీ యువతి మక్కాలో ఉంటున్న సమయంలో జన్మించిన బిడ్డకు వాళ్ళు మొహియుద్దీన్ ఆహమ్మద్ (లేక) ఫిరోజ్ బఖిత్ అని పేరు పెట్టారని,పెరిగి పెద్దవాడయ్యక అబ్దుల్ కాలామ్ ఆజాద్ గా పిలువ బడ్డాడన్నారు.1890 లో వారి కుటుంబము కలకత్తా వచ్చి స్థిరపడ్డారు. ప్రాథమిక విద్య ఇంటిదగ్గరే చదువు కునేందుకు కావలసిన పుస్తకాలు అరబిక్ – పర్షియన్,ఉర్దూ మత సంబంధమైన విషయాలు, లెక్కలు యునానీ వగైరా చెప్పేందుకు ప్రజ్ఞగల గురువులు – వుండేవారు. ఈయన జ్ఞాపక శక్తి అమోఘం అన్నారు.ఆటపాటలతో గడపవలసిన ఈయన బాల్యదశ చదువుతో పండిపోయింది. పన్నేండవ యేటనే ఒక గ్రంధాలయం ఒక పఠానాలయం – ఒక వక్తత్య సంఘంనెలకొల్పి నిర్వహించ సాగాడు.నిండా పదహారేళ్ళన్నా ఉన్నాయో లేవో ఒక జాతీయ స్థాయి సమ్మేళనంలో (1904)లో అనర్గళంగా ప్రసంగిస్తూంటే ప్రజలు చూసి ఆశ్చర్యంతో ముక్కుమీద వేళ్ళంచారు.స్వారాజ్యం రావటం ఆలస్యమయితే భారత దేశానికే నష్టం కానీ హిందూ ముస్లిం ఐక్యతను భగ్నం చేసే ఆది విశ్వవ్యాప్తంగా మానవులందరికి నష్టాన్ని చేకూరుస్తుందని భావించాడు.1921లో సహాయ నిరాకరణ, 1930లో శాసనోల్లంఘన,1942 క్విట్ ఇండియా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు.1946 భారత జాతీయ కాంగ్రేసుకు ఉధ్యక్షులుగా ఉన్నారు.1947 నుండి 52 వరకు విద్యాశాఖ మంత్రిగా 1952 నుండి 58 వరకు విద్యా పక్రృతి వనరులు శాస్త్ర మంత్రిగా 1956లో యెనెస్కో అధ్యక్షునిగా పని చేసిన మౌలానా ఆజాద్ అసమానమైన రీతిలో విద్యాభివృద్ధికి కృషి చేశారు.భారత పాకిస్థాన్ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు.జిన్నాతో విభేదించారు.మరణా నంతరం 1992లో భారత దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఆయనకు లంభించింది.మౌలానా గౌరవార్థం ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008 సెప్టెంబరు 11న కేంద్ర మానవవనరుల అబివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అదేరోజు జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో మదరసా నిర్వాహకులు అబ్దుల్ ఘనీ,సామాజిక కార్యకర్తలు నిరంజన్ గౌడ్,వన్నూర్ సాబ్,లెనిన్ బాబు,జమీల్,పోసా రాము,ఇర్ఫాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# నందిగామ నియోజకవర్గం అభివృద్ధికి, సహకారం అందిస్తా

## నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులతో ఎంపీ కేశినేని చిన్ని భేటీ





**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 11** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థలఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే పదవుల సంబరాలు, రాజకీయ హడావుడికే పరిమితం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రత్యేకత అని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలోకి తీసుకువచ్చే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆయన సూచించారు. బుధవారం ఎంపీ కార్యాలయశీ వేదిక గా ఈ భేటీ జరిగింది

### నూతన ప్రజాప్రతినిధులతో ఎంపీ కేశినేని చిన్ని మర్యాదపూర్వక భేటీ

నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలానికి చెందిన నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ భేటీలో కేవలం ఎన్నికల విజయానికి సంబంధించిన అభినందనలు, శుభాకాంక్షలకే పరిమితం కాకుండా చందర్లపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజాప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.

లిప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత కావాలిలి

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు అందించిన విజయాన్ని ఒక బాధ్యతగా స్వీకరించాలని, ప్రజలు మనకు అప్పగించిన పదవులు వ్యక్తిగత హోదా, ప్రతిష్ఠ కోసం కాకుండా ప్రజలకు సేవ చేసేందుకు లభించిన అవకాశాలని పేర్కొన్నారు.ఎన్నికల్లో గెలిచిన వెంటనే పదవుల సంబరాలు చేసుకోవడం కంటే, ప్రజలు మనపై పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలను గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఎంతో ముఖ్యమన్నారు. నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చినప్పుడు వారికి భరోసా కల్పించాలని, ప్రతి సమస్యను బాధ్యతగా స్వీకరించి పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు, స్థానికంగా ఎదురవుతున్న ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని తెలిపారు.

లిచందర్లపాడు మండల అభివృద్ధికి సంపూర్ణ సహకారంలి


నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పదవులు చేపట్టిన వెంటనే తమ మండలంలోని సమస్యలను గుర్తించి, వాటిని తన దృష్టికి తీసుకురావడం అభినందనీయమని ఎంపీ చిన్ని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రజాప్రతినిధులకు ఉన్న బాధ్యత, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.చందర్లపాడు మండలంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

లిప్రజాప్రతినిధులు -- నాయకులు సమన్వయంతో పనిచేయాలిలి

ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీ కేశినేని చిన్ని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం మమేకమై, వారి అవసరాలను తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రజల ఆశీస్సులతో లభించిన విజయాన్ని ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించి, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, చందర్లపాడు మండల సమగ్ర అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# సత్యసాయి జిల్లాలో ఘనంగా సబ్ జూనియర్ జూడో జిల్లా స్థాయి సెలక్షన్స్

## విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు 15 మంది విద్యార్థుల ఎంపిక



**అంకుశం న్యూస్ ధర్మవరం, నవంబర్ 11:** సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గ్రౌ +ఎూ) ప్రాంగణంలో సబ్ జూనియర్ జూడో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (ఎవీ) వై. సుగుణ, పి ఎ స్వరూప హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్. షేక్షావలి, ధర్మవరం జూడో కోచ్ ఇనాయత్ భాష, రెడ్డుపరెడ్డి కేలో ఇండియా కోచ్, చంద్రకళ గ్రాజు), తదితరులు పాల్గొన్నారు. ఈ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని వివిధ బరువు విభాగాల్లో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

### రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

బాలికల విభాగం (+×=ూా):లి

1. నావయశ్రీ
2. సంధ్య
3. వైష్ణవి
4. తన్విక
5. సిందు
6. చైత్ర
7. ప్రణవి
8. డామేరెసువరీ

లిబాలుర విభాగం (దీూా):లి

1. వీక్షిత్
2. మోహిధర్
3. నితీష్
4. సిద్ధార్థ
5. నందవర్ధన్
6. కోటేశ్వరరావు
7. మునంద్ర

జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొత్తం లి15 మంది విద్యార్థులులి రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 13, 14, 15 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి సత్యసాయి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, జూడో వంటి మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి సెలక్షన్స్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## క్షేత్రస్థాయిలో అవినీతి రహిత సేవలు అందించాలి

**పెండింగ్ దరఖాస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**ఆప్ జిల్లా కన్వీనర్ బి. వెంకటరమణ బాబు**



**రాయదుర్గం, నవంబరు 11, అంకుశం న్యూస్:** మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్, భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ బి. వెంకటరమణ బాబు కోరారు. 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు, జాప్యానికి గల కారణాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళారుల ప్రమేయాన్ని అరికట్టి, పారదర్శకంగా అనుమతులు మంజూరు చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ఉచిత సిటిజన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న వ్యాపారులను ఇబ్బంది పెట్టకుండా ప్రకటనల పన్నులు వసూలు చేయాలని, భారీ హోర్డింగుల బకాయిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్ణీత గడువులో అనుమతులు మంజూరు చేయని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.


## ఉత్తమ ఉపాధ్యాయులకు సింగపూర్‌లో శిక్షణ కార్యక్రమం పై మంత్రి నారా లోకేష్ దృష్టి....



**అంకుశం న్యూస్, ఆంధ్రప్రదేశ్,నవంబర్:11** సింగపూర్ సహకారంతో రాష్ట్ర విద్యా, పరిపాలనా రంగాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ కార్యక్రమాలను విస్తరించడంపై మంత్రి నారా లోకేష్ దృష్టి సారించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు సింగపూర్‌లో శిక్షణ, వారి ద్వారా రాష్ట్రంలోని ఇతర ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. డిజిటల్ గవర్నెన్స్, నాయకత్వ నైపుణ్యాలు, స్కిల్ డెవలప్‌మెంట్‌లో సింగపూర్ అనుభవాన్ని వినియోగించుకోవాలని కోరారు. అమరావతిలో జరిగిన మూడో జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించి, నిర్ణయాల అమలు పురోగతిని ఆరు నెలలకోసారి సమీక్షించాలని అధికారులకు సూచించారు.



## వైసీపీ నాయకులు, కార్యకర్తలు పడిన కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోను మాజీమంత్రి ఉష శ్రీ చరణ్....



**అంకుశం న్యూస్,సత్యసాయి,నవంబర్:11** అతి తక్కువ మెజార్టీతో ఓటమి చెందినా.మీ పోరాట స్ఫూర్తి మరువలేనిది.పరిగిలో ఉషశ్రీ చరణ్ ఆత్మీయ సమీక్ష. ఓటమి చెందిన వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులకు ఘన సన్మానం చేశారు.నేడు పరిగి మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు చేసిన కృషిని అభినందిస్తూ, వారి కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోనని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులతో హోరాహోరీగా పోరాడి, అతి తక్కువ మెజార్టీతో ఓటమి చెందిన వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులను ఆమె ఘనంగా సన్మానించారు. గెలుపోటములు సహజమని, ప్రజల కోసం, పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులందరూ ఐక్యంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు.

## ఏపీలో పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటుకు జపాన్ ఆసక్తి

-మొదటిపేజీ తరువాయి

ఖనిజాల సరఫరా, గ్రీన్ ఎనర్జీ తదితర అంశాలపై విస్తతంగా చర్చించారు. ఇప్పటికే శ్రీసిటీలో పలు జపాన్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, అక్కడి జపాన్ పారిశ్రామిక వర్గాలు, జపాన్ కమ్యూనిటీ గ్రూప్ ప్రస్తావించిన అంశాలను రాయబారి ముఖ్యమంత్రి దష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో ప్రణాళిక చేసిన 20 సెక్టోరల్ ఇండస్ట్రియల్ పార్కుల్లో భాగంగా రెండో జపాన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుకు మారుబెని, సుమిటోమో, మిత్సుయి సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా జపాన్ రాయబారికి వివరించారు. పరిశ్రమలకు అందించే రాయితీల విషయంలో పారదర్శకత, విశ్వసనీయతను పెంచేందుకు ఎస్క్రో అకౌంట్ విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పరిశ్రమల స్థాపన, విస్తరణకు వేగంగా అనుమతులు, అవసరమైన సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నైపుణ్యాభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించామని సీఎం తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను సిద్ధం చేసేందుకు జపాన్ సంస్థలు సహకరించాలని కోరారు. జపాన్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తే అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించగలమని వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రతినిధులు ఏపీలోని పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు నైపుణ్యాభివద్ధి శిక్షణ అందించేందుకు జపాన్ సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్, భారీ యంత్రాల తయారీ సంస్థలైన సుజుకి, హోండా, కోమాట్సు, కవాసాకి, యమహా తదితర కంపెనీలు తమ వ్యాపార విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి కోరారు.

# పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు

**2 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం**

**ఐటీఐ ఏర్పాటుతో స్థానిక యువతకు ఎంతో మేలు**

**సీఎం చంద్రబాబుకు, మంత్రిమండలికి మంత్రి సవిత ధన్యవాదాలు**



**అంకుశం న్యూస్‌లిపెనుకొండలినవంబర్ 11 :** జిల్లా యువతకు మేలు కలిగేలా మంత్రి సవితమ్మ చేసిన కృషి ఫలించింది. పెనుకొండలో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు రెండు ఎకరాలు కేటాయిస్తూ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని మంత్రిమండలి సమావేశం నిర్ణయం తీసుకుంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా పెనుకొండ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1245-1లో ఉన్న రెండు ఎకరాల భూమిని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు కేటాయించనున్నారు. ఐటీఐ కళాశాల ఏర్పాటుతో పదో తరగతి పూర్తి చేసుకున్న యువతకు వృత్తి, సాంకేతిక పరమైన విద్య అందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల కియా, దాని అనుబంధ పరిశ్రమలతో పాటు ఇతర పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కళాశాల ఏర్పాటుతో పెనుకొండ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల విద్యార్థులకు సాంకేతిక విద్య, వృత్తి విద్య లో శిక్షణ పొందే అవకాశం లభించనుంది. మంత్రి బాధ్యతలు చేపట్టిన రెండున్నరేళ్లలో పెనుకొండ

**స్థానికంగానే ఉద్యోగావకాశాలు**

ఐటీఐ ఏర్పాటుతో వృత్తి, సాంకేతిక విద్య అభ్యసించే విద్యార్థులకు స్థానింగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండలో కియా, దాని అనుబంధ పరిశ్రమలు విస్తృతంగా ఏర్పాటువుతున్నాయన్నారు. ఆయా పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన ఉద్యోగుల అవసరం ఉందన్నారు. ఐటీఐ శిక్షణ పొందిన విద్యార్థులకు ఆ పరిశ్రమల్లో సులభంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఎంతో మేలు కలుగునుందన్నారు. 2029 నాటికి 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఎన్నికల హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు, ఇతర సహచర మంత్రివర్గ సభ్యులకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## టీటీడీ అభిప్రాయ సేకరణ వ్యవస్థపై అదనపు ఈవో సమీక్ష



**అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 11** టీటీడీ అభిప్రాయ సేకరణ వ్యవస్థ పనితీరు, భక్తుల నుంచి అందుతున్న అభిప్రాయాలు, ఫిర్యాదుల పరిష్కారంపై బుధవారం ఉదయం టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు టీటీడీ సేవలపై భక్తుల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు సేకరించి, వాటి ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్నప్రసాదం కేంద్రంలో భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు రిసెప్షన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి పొదుపు, విద్యుత్ పొదుపుపై భక్తులకు అవగాహన కల్పిస్తూ, వనరులు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి సముదాయాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. నందకం యాప్ పనితీరును ప్రతిరోజూ నిరంతరం పర్యవేక్షించాలని, యాప్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే 24 గంటల్లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లగేజీ కౌంటర్ల వద్ద భక్తుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా సీసీటీవీ కెమెరాలు, ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల అభిప్రాయాలు, సూచనలను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకుంటూ టీటీడీ సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు ఈవో తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పాత పార్టీకి కొత్త జెండా తగిలించిన విజయసాయి రెడ్డి

## నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం....




**అంకుశం న్యూస్,ఆంధ్రప్రదేశ్,నవంబర్ :11** పరివర్తన రాజనీతి పార్టీ 2023 నుండి ఢిల్లీ ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్టర్ కాబడి ఐటీ రిటర్న్స్ ఆడిట్ రిపోర్టర్ సబ్మిట్ చేస్తున్న పార్టీగా ఉన్నదని, పాత పార్టీ తీసుకొని వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా స్థాపించినట్లు కొత్తగా జెండా ఏర్పాటు చేసినట్లు విజయసాయి రెడ్డి ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. జగన్ రెడ్డి గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని శివకుమార్ అనే వ్యక్తి దగ్గర కొనుగోలు చేసిన మాదిరిగానే ఇప్పుడు ఆయన బాటలోనే విజయసాయిరెడ్డి కూడా పరివర్తన రాజనీతి పార్టీ అనే పార్టీని ముఖేష్ అలోక్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసి ఉండొచ్చని లేకపోతే ఆ పార్టీలో చేరి ఉండొచ్చని ఆంధ్రప్రదేశ్ శాఖకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ ఉండొచ్చని రావు సుబ్రహ్మణ్యం అన్నారు. పార్టీ పెట్టడంతోటే,ఆ పార్టీ పేరుతోనే అబద్ధాలు మొదలుపెట్టిన విజయసాయిరెడ్డి రానున్న రోజుల్లో ప్రజలకి నిజాలు చెప్తాడు అనే నమ్మకం ఎలా కలుగుతుందని రావు సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. కనీసం ఒక రాజకీయ పార్టీ పెట్టడం కూడా చేతకాని వ్యక్తి రాజకీయ పార్టీని ఏ విధంగా నడుపుతాడో చెప్పాలన్నారు.పరివర్తన రాజనీతి పార్టీ విజయసాయిరెడ్డి పెట్టాడా లేక ఎక్కడైనా అద్దెకు తెచ్చుకున్నాడా అనే విషయాన్ని ఆయన ప్రజలకు వివరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆవు చేలో మేస్తే దూడగట్టున మేస్తుందా అన్న సామెత గుర్తుకు వస్తుందని అన్నారు. జగన్ రెడ్డి కొనుగోలు చేసిన పార్టీని నడుపుతున్నారు కనుక విజయ సాయి రెడ్డి మాత్రం కొనుగోలు చేసిన పార్టీని నడిపితే తప్పేముంది అన్న సంకేతం సాయిరెడ్డి ప్రజలకు చేర్చారని రావు సుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన ఆడిటర్ కాబట్టి విరాళాల కోసం పార్టీ పెట్టారా లేక నిజంగా ప్రజల కోసమే పార్టీ పెట్టారా అనేది ప్రజలకు వివరిస్తారో లేదో వేచి చూడాలన్నారు.





## ఎన్నికల అక్రమాలను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో సిపిఎం నిరసన





**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 11** ప్రస్తుతం జరిగిన మున్సిపల్, పరిషత్ ఎన్నికలలో జరిగిన అక్రమాల పై సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలను నిరసిస్తూ బుధవారం స్థానిక కళాజ్యోతి సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా నామినేషన్లలో బెదిరింపులకు పాల్పడడమే కాక, బలవంతపు ఉపసంహరణలు చేయించారని విమర్శించారు, కూటమి టిడిపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్నికలలో చేయించారని విమర్శించారు.కూటమి టిడిపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్నికలలో నెగ్గిందన్నారు. అంతేకాక వామపక్ష పార్టీ లపై దాడుల కు పాల్పడ్డారన్నారు. ఇందుకు సహకరించిన అధికారులపై రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ హెచ్ భాష, జేవి రమణ, పట్టణ కార్యదర్శి మారుతి, ఎల్. ఆదినారాయణ, గుంపు హరి, ఖాదర్ భాష, వెంకటస్వామి, మారెప్ప, సురేష్ తదితరులు

## రాష్ట్ర వై ఎస్ ఆర్ ఎస్టీ సెల్ నాయకులకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి అభినందనలు



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 11**
సత్యసాయిజిల్లా ధర్మవరం నియోజక వర్గంలో"వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ"కిచేసిన సేవలను గుర్తించి"శ్రీ.కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిగారి "ఆదేశాలమేరకు-శ్రీ.వైయస్.జగన్మోహన్ రెడ్డిగారి"సూచనలమేరకు"వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ"రాష్ట్ర యస్టిసెల్-సంయుక్తకార్యదర్శి-దేవరకొండరమేష్,రాష్ట్ర యస్సిసెల్ కార్యదర్శి-యం.చౌడప్ప.మాఇద్దరికి ప్రత్యేక అభినందనలు తెలిపి "పార్టీఐడెంటికార్డులను"ఈరోజు(మా అన్నయ్య)"శ్రీ.కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిగారి"చేతులమిదుగా తీసుకొవడం జరిగినది. ధర్మవరం నియోజకవర్గంలొ "కేతిరెడ్డిగారి(యశీయల్ఎ)గెలుపే ధ్యేయంగా"అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని-"వైయస్.జగన్మోహన్ రెడ్డిగారిని,2029లొ ముఖ్యమంత్రిని చేస్తామని అన్నారు.

## మేయర్ రమేష్ గౌడ్‌ను అభినందించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి....





**అంకుశం**
**న్యూస్,అనంతపురం,నవంబర్:11**
అనంతపురం నగర మేయర్‌గా ఎన్నికైన సి. రమేష్ గౌడ్ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మేయర్ రమేష్ గౌడ్‌ను శ్రీ వైయస్ జగన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతపురం నగర ప్రజలు తనపై, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని రమేష్ గౌడ్‌కు వైయస్ జగన్ సూచించారు. ప్రజల పక్షాన నిలబడుతూ నగరాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.అధికార కూటమి శ్రేణులు ఎన్ని కుట్రలు, ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడినా వాటికి వెరవకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన అనంతపురం నగర ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపైనా ఉందని పేర్కొన్నారు. అలాంటి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని రమేష్ గౌడ్‌ను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మేయర్‌గా అవకాశం కల్పించిన వైయస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అనంతపురం నగర ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తనకు లభించిన అవకాశాన్ని బాధ్యతగా భావించి, ప్రజల సమస్యల పరిష్కారానికి, నగరాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులు కూడా వైయస్ జగన్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనంత వెంకట్రామిరెడ్డి, సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, నరేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రాధాకృష్ణను సత్కరించిన ఆకుల శ్రీనివాస్





**అంకుశం న్యూస్ విజయవాడ, నవంబర్ 11:** విజయవాడ నగర పాలక సంస్థ నూతన మేయర్ వంగవీటి రాధాకృష్ణను సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్ ఘనంగా సత్కరించారు. భవానిపురంలోని ఆకుల శ్రీనివాస్ స్వగృహానికి విచ్చేసిన మేయర్ వంగవీటి రాధాకృష్ణను ఆకుల శ్రీనివాస్ తదితర నాయకులు సాదరంగా ఆహ్వానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా విజయవాడ నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నగరంలోని నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేసేలా జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం వంటి గృహ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేయర్ ను ఆకుల శ్రీనివాస్ కోరారు. అలాగే నగరంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సి ఉందన్నారు. వర్షాలు, వరదల సమయంలో నగరం ముంపునకు గురికాకుండా ముందస్తు ప్రణాళికలతో "ముంపు లేని విజయవాడ"గా తీర్చి దిద్దాలని, నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిధులపైనే కాకుండా, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలను కూడా కోరి, అవసరమైన నిధులను రాబట్టాలని ఈ సందర్భంగా మేయర్ రాధాకృష్ణకు విజ్ఞప్తి చేశారు. నగర సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆకుల శ్రీనివాస కుమార్ తెలియ చేశారు.

## విద్యారంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం --

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి నవంబర్ 11:** స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... దేశంలో ఆధునిక విద్యకు, సాంకేతిక విద్యా సంస్థలైన ఐఐటీలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటుకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ బలమైన పునాదులు వేశారని కొనియాడారు. కుల, మతాలకు అతీతంగా జాతి ఐక్యత కోసం, విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన గట్టిగా నమ్మిన గొప్ప దూరదర్శి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రీసర్వే ఎడి విజయ శాంతి,జిల్లా మైనారిటీ సిబ్బంది,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొని మౌలానా ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## టీటీడీకి రూ.11 లక్షలు

### విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 11** హైదరాబాద్ కు చెందిన శ్రీ పి.ఎస్.శాస్త్రి అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు బుధవారం రూ.11 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగ నాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సాధికారిక మండలి సభ్యులు వి.వినయ్ చంద్ కూడా ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు భద్రత ఏర్పాటు చేయాలి డీఈవో కి వినతి పత్రం విద్యార్థి జేఏసీ అమర్ యాదవ్ ....

**అంకుశం**
**న్యూస్,అనంతపురం,నవంబర్:11**



జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు భద్రత సెక్యూరిటీని సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు బుధవారం డీఈవో కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మాట్లాడుతూ మొన్న రాప్తాడు మండలం కేంద్రంలో విద్యార్థునులపైన జరిగిన సంఘటన అందరికి తెలిసిన విషయమే. అక్కడ మెయిన్ గేట్ వద్ద భద్రత సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడం వల్లనే ఇద్దరి అమ్మాయి లపైన దాడి చేయడం జరిగిందన్ని గుర్తు చేశారు. రాప్తాడు సంఘటనలు తిరిగి జిల్లా లో ఎక్కడ జరగకుండా పై అధికారులకు, ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు భద్రత కల్పిస్తానని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు కాంపౌండ్ వాల్ లేకుండా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడైతే పాఠశాలలకు కాంపౌండ్ లేవో, గుర్తించి ఆ పాఠశాలకు కూడా కాంపౌండ్ వాళ్ళు భద్రత ఏర్పాటు చేసి విద్యార్థునులను కాపాడాలన్నారు.దాడిలో గాయపడిన విద్యార్థులనుల తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకొని, ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, మురళి, కిరణ్ రెడ్డి,వినోద్ లు పాల్గొన్నారు.